## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నేతలు

తిమ్మాజిపేట, అక్టోబర్ 1 : మండలంలో వివిధ గ్రామాల్లో మృతి చెందిన బీఆర్ఎస్ నాయకుల కుటుంబాలకు ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. బుద్ధసముద్రంలో చెన్నయ్య, బాజీపూర్‌లో మృతి చెందిన సరస్వతమ్మ, కోడుపర్తిలో మృతి చెందిన జంగయ్య కుటుంబాలకు ఆదివారం ఎమ్మెల్యే బీఆర్ఎస్ నాయకులు ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు జోగుప్రదీప్‌ల ద్వారా రూ.10వేల చొప్పున కుటుంబాలకు అందజేశారు. అనంతరం పార్టీ నాయకులకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్‌గౌడ్, సీనియర్ నేత పి.స్వామి, బాజీపూర్ సర్పంచ్ బొందయ్య, బుద్ధసముద్రం ఎంపీటీసీ బాలయ్య, మణెమ్మ, రఘుమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లకు పీఆర్‌సీ

- ప్రభుత్వ నిర్ణయంపై సర్వత్రా హర్షం

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 1 : జిల్లాలో అంగన్‌వాడీ టీచర్లలో హర్షాతిరేకం వ్యక్తమవుతోంది. కొద్ది రోజులుగా పీఆర్సీకోసం ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీల సమస్య రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించే దిశగా హామీ ఇవ్వడంతో జిల్లాలోని అంగన్‌వాడీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీంతో అంగన్‌వాడీ టీచర్లకు కొంత ఊరటనిచ్చినట్లైంది. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే పీఆర్సీలో వారిని చేర్చాలని నిర్ణయం నేపథ్యంలో ఇటీవల ఆందోళన నిర్వహించిన అనుబంధ సంఘాల నాయకులు మంత్రి హరీశ్‌రావును కలవడంతో చర్చించి పీఆర్‌సీలో చేర్చేందుకు నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని పలువురు అంగన్‌వాడీలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## మత్స్యకారులకు ప్రభుత్వం పెద్దపీట



చెరువులో చేపపిల్లలు వదులుతున్న ప్రజాప్రతినిధులు

బిజినేపల్లి, అక్టోబర్ 1 : తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారులకు పెద్దపీట వేసిందని ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని పాలెం చెరువు వద్ద పూజలు నిర్వహించి చేపపిల్లలను నీటిలో వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మత్స్యకారులకు ఉచితంగా చేపపిల్లలు సరఫరా చేస్తున్నదన్నారు. అదేవిధంగా డీసీఎం, బొలేరోలు, ద్వి చక్ర వాహనాలను సబ్సిడీపై అందజేస్తున్నదన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కుర్మయ్య, సర్పంచ్ లావణ్య, రాములు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పులేందర్‌రెడ్డి, అంజి, కాశన్న, బాలస్వామి పాల్గొన్నారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ ర్యాలీ



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లిం మైనార్టీలు

బిజినేపల్లి, అక్టోబర్ 1: మిలాద్ ఉన్ నబీ సందర్భంగా మండలకేంద్రంలో ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పీర్లగుట్ట వద్ద ప్రత్యేక ప్రార్థన అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీలు షఫీ, నసీర్, ఖలీల్, వహీద్ ఖలీముల్లా పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాదయాత్ర విజయవంతం చేయాలి

బిజినేపల్లి, అక్టోబర్ 1 : అక్టోబర్ 4 నుంచి మండలంలో నిర్వహించే ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి పదేండ్లప్రస్థానం పాదయాత్రను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులెందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మంగనూరులో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పాదయాత్రలో భాగంగా ఎమ్మెల్యే మంగనూరులో అక్టోబర్ 4న రానున్నట్లు తెలిపారు. గ్రామంలో సమస్యలుంటే విన్నవించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, కుర్మయ్య, ఎంపీటీసీ తిరుపతయ్య, వెంకటయ్య, నాగిరెడ్డి, చంద్రశేఖర్, కుర్మయ్య, సత్యం ఉన్నారు.

# పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

- నాగకర్‌కర్నూల్ మున్సిపల్ చైర్‌పర్సన్ కల్పన

నాగర్‌కర్నూల్ టౌన్, అక్టోబర్ 1 : వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కల్పన అన్నారు. స్వచ్ఛతాహీసేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలో 24 వార్డులో ఆయావార్డుల కౌన్సిలర్ల ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పురచైర్‌పర్సన్ మాట్లాడుతూ యువకులు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని పరిసరాలను శుభ్రం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బాబురావు, కమిషనర్ జయంత్‌కుమార్‌రెడ్డి, మేనేజర్ యాదయ్య, శానిటరి ఇన్‌స్పెక్టర్ మురళి, హెల్త్‌అసిస్టెంట్ మురళి పాల్గొన్నారు.

**తాడూరులో..**

తాడూరు, అక్టోబర్ 1 : మండలంలోని ఐతోల్‌లో ఆదివారం స్వచ్ఛతాహీ సేవలో భాగంగా గ్రామంలోని వీధులను శుభ్రపర్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇంధుమతి మాట్లాడుతూ మన చుట్టు ఉన్న పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇంధుమతి పాల్గొన్నారు.

**బిజినేపల్లిలో..**

బిజినేపల్లి, అక్టోబర్ 1 : వట్టెం, మమ్మాయిపల్లి, పాలెంలో ఆదివారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జవహర్ నవోదయ విద్యాలయంలో స్వచ్ఛతాహీ' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ అమృత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ భాస్కర్‌కుమార్ లావణ్య పాల్గొన్నారు.

**తెలకపల్లిలో..**

తెలకపల్లి, అక్టోబర్ 1 : మండలంలోని గౌరెడ్డిపల్లితో పాటు ఆయా గ్రామాల్లో ఆదివారం స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా శ్రమదానం నిర్వహించారు. గ్రామంలోని వీధులన్నీ ఊడ్చి అక్కడక్కడ పేరుకుపోయిన చెత్తను తొలగించారు. ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల అధికారులు పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్ మినీట్యాంక్‌బండ్‌పై రోడ్లను శుభ్రం చేస్తున్న పుర చైర్‌పర్సన్, సిబ్బంది



తాడూరులో స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న సర్పంచ్ తదితరులు



బిజినేపల్లి: వట్టెం నవోదయ పాఠశాలలో ..



తెలకపల్లిలో వీధులను ఊడ్చుతున్న ప్రజాప్రతినిధులు

**తిమ్మాజీపేటలో..**

తిమ్మాజిపేట, అక్టోబర్ 1 : మండలంలో స్వచ్ఛతాహీ సేవాలో భాగంగా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. మండలకేంద్రంలో కేజీబీవీలో ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, ఎంపీడీవో కరుణశ్రీలు అధికారులు, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ వేణుగోపాల్‌గౌడ్,ఎంపీటీసీ లీలావతి, ఎంపీవో బ్రహ్మచారి పాల్గొన్నారు.



తిమ్మాజిపేట కేజీబీవీలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

# నైపుణ్యంతో కొలువులకు సింహద్వారం



సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 1 : విద్యకు నైపుణ్యం తోడైతే ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో కొలువులకు సింహద్వారం ఖాయమని తెలంగాణ భవన నిర్మాణ కార్మికశాఖ కోఆర్డినేటర్ నాగేశ్వర్‌రావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సాయిగార్డెన్స్‌లో సెట్విన్‌సంస్థ, తెలంగాణ భవన నిర్మాణ కార్మికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఉపాధి నైపుణ్యంపై వర్క్‌షాప్ నిర్వహించారు. జిల్లాలో నమోదైన కార్మికుల పిల్లలకు ఉచిత కెరీర్ గైడెన్స్, రెజ్యూమ్ ప్రిపరేషన్‌పై నిర్వహించిన వర్క్‌షాప్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ప్రభుత్వం స్వయంఉపాధికి నైపుణ్యాభివృద్ధికి వివిధ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నదన్నారు. కార్మికుల పిల్లలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు లీడ్స్ ఎండీ సాధిక్, సూరిబాబు పాల్గొని 130 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



వృద్ధులను సన్మానిస్తున్న విశ్రాంత ఉద్యోగస్తులు

## వృద్ధులకు సముచిత స్థానం కల్పించాలి

నాగర్‌కర్నూల్ టౌన్, అక్టోబర్ 1 : కుటుంబంలో వృద్ధులకు సముచిత స్థానం కల్పించి దేశ సంపదగా భావించి గౌరవించాలని విశ్రాంత ఉద్యోగస్తుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి అన్నారు. విశ్రాంత ఉద్యోగస్తుల ఆధ్వర్యంలో వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని విశ్రాంత ఉద్యోగస్తుల సంఘ కార్యాలయం రాధాకృష్ణభవన్‌లో వయోవృద్ధుల సన్మాన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో 80 ఏండ్లు పైబడిన విశ్రాంత ఉద్యోగస్తులు ఏడుగురిని సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుధీర్ఘకాలం ప్రభుత్వ ఉద్యోగం నిర్వహించి రిటైర్డ్ అయిన తర్వాత 80 ఏండ్లు పూర్తి చేసుకొని చక్కగా జీవితం గడపడం చాలా అదృష్టమన్నారు. కార్యక్రమంలో భీంరెడ్డి, వెంకట నర్సింహారెడ్డి, శ్రీధర్, యుగేంధర్‌రెడ్డి పాల్గొన్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED TECHNICIAN**

★మహబూబ్‌నగర్ పట్టణంలో ఎంటర్ప్రైజెస్ షాపులో కమిషన్ పద్ధతిలో పనిచేయుటకు ఎలక్ట్రికల్ టెక్నిషియన్ కావలెను. సంప్రదించండి. సెల్: 8185062909

NT-MBNR

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.

NT-310380-All

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**CHANGE OF NAME & DOB**

★I, Rampuram Sundaramma M/o No. 14864049P Rank Sep/MT Name Rampuram Ashok Kumar Reddy Unit 5114 ASC Bn(MT) C/O 99 APO, Panagarh. WB. R/o H.No. 2-32, Vill- Julapally, Teh- Gandeed, Dist- Rangareddi, State- Andhra Pradesh, Pin-509337. Have changed my Name Ramduram Sundharamma to Rampuram Sundaramma and date of birth 15 Jul 1974 to 01 Jan 1974 Vide affidavit dated 29 Sep 2023.

NT-310247

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794